### నేడు జీటీఎస్ కాలనీలో..
## హనుమాన్ జయంతి

వెంగళరావునగర్, మే 21 : జీటీఎస్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం పరిధిలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు జరుగనున్నాయని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు సర్వాభిషేకం, 9 గంటలకు హనుమత్ హోమం, మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులంతా స్వామి వారి విశేష పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### నేడు రవీంద్రభారతిలో
## భాగ్యరెడ్డి వర్మ జయంతి

హిమాయత్‌నగర్ ,మే 21: ప్రముఖ సంఘ సంస్కర్త, దళిత జాతి విద్యావికాసం కోసం కృషి చేసిన మాదరి భాగ్యరెడ్డి 137వ జయంతి వేడుకలను నేడు(గురువారం) రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తుందని ఆది– హిందూ సోషల్ సర్వీస్ లీగ్ అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ అమోలక్ శాస్త్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా ఉద్యమ నేత భాగ్యరెడ్డి వర్మ జీవితమంతా దళితుల అభ్యున్నతికి కృషి చేశారని, జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారన్నారు. ప్రముఖ రచయిత డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్‌కు భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

జూబ్లీహిల్స్, మే 21: అనారోగ్యాల బారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆదుకుంటుందని రహ్మత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

రహ్మత్ నగర్ కు చెందిన రిజ్వానా సుల్తానాకు రూ. 60 వేలు, శ్రీరామ్ నగర్‌కు చెందిన షేక్ సల్మాన్‌కు రూ. 60 వేలు, వెంగళ రావు నగర్‌కు చెందిన మల్లిక భానుకు రూ. 60 వేల చొప్పున అందజేశారు. అదేవిధంగా మహాత్మానగర్‌కు చెందిన రాములుకు రూ. 2.50 లక్షల ఎల్ఓసీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్సిటీకి రూ.25 కోట్లు మంజూరు

### వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి వెల్లడి



డా.బీఆర్.అంబేద్కర్ వర్సిటీలో సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి

బంజారాహిల్స్,మే 21: డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం యూజీసీ నుంచి రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో పలురకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి అన్నారు. డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం, టెక్నికల్ ఆఫీసర్స్ స్టాఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని, విద్యార్థులకు మరింత మెరుగైన సేవలను అందించేలా సహకారం అందించాలని సూచించారు. యూజీసీ నుంచి వచ్చిన నిధుల్లో రూ.10 కోట్లతో డిజిటల్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, రూ.3కోట్ల వ్యయంతో సరికొత్త ప్రయోగశాల, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ నిర్మించనున్నామన్నారు.యూనివర్సిటీలో పనిచేసే అత్యవసర సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఇక్కడే నిర్మిస్తామని, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్యరక్షణ, సౌకర్యాలను అందించేందుకు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.విజయకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్,ఉపాధ్యక్షుడు ఎండీ.మియాజానీ, ప్రధాన కార్యదర్శి పి.విశ్వనాథ్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



వ్యవసాయ యూనివర్సిటీ, మే 21: రాజేంద్రనగర్ మానసహిల్స్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖచే నిర్వహించబడుతూ ఉచిత రెసిడెన్షియల్ పద్ధతిలో ఎస్సీ,ఎస్టీ , బీసీలకు యూపీఎస్సీ శిక్షణ ముగిసింది. మెరుగైన వసతికై లెక్టర్న్ పోడియం, వాల్ మౌంటెడ్ ఫ్యాన్,లైబ్రరీకి రొటేటింగ్ మ్యాగజైన్ స్టాండ్‌ను అమెరికా గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ అధ్యక్షులు శ్రీ నవీన్ బత్తిని, చైర్మన్ శ్రీ నవీన్ ఉజ్జిని, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి జ్యోత్స్న పాలకుర్తి గేట్స్ సహకారంతో విద్యార్థుల సమక్షంలో సంస్థ ప్రిన్సిపాల్ డా. పి. శారద అందజేశారు.

కార్యక్రమంలో జి. రాధిక , శ్రీ శోభన్, సరోజ , పద్మ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప అభ్యుదయవాది 'సుకుమారన్'


హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో సుకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

హిమాయత్ నగర్, మే 21: దేశంలో సాంస్కృతిక సహకారంతో శాంతిని పెంపొందించేందుకు కృషి చేసిన గొప్ప అభ్యుదయ వాది టీ.ఎస్. సుకుమారన్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. విశాఖపట్నంలో ఆకస్మి కంగా మృతి చెందిన సుకుమారన్ చిత్ర పటానికి బుధవారం హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ, వివక్షకు గురైన ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సుకుమారన్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రేఖల గోపాల్,ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీ.ఎల్,ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ పటేల్, నాయకుడు ఎండీ మహబూబ్ పాల్గొన్నారు.

## 'మెరుగైన వైద్యసేవలు అందాలి'


జిల్లా దవాఖానలో పర్యటిస్తున్న టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

కొండాపూర్, మే 21 : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పరిశుభ్రతమైన వాతావరణాన్ని కల్పించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానను సందర్శించారు. దవాఖానలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందజేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిని రెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ చంద్రకృష్ణ ఉన్నారు.

## ఏఆర్ఎస్ఐ మ్యాన్ ప్యాక్ సెట్ మాయం

బంజారాహిల్స్, మే 21: బయటకు వెళ్లి టిఫిన్ చేసి వచ్చేసరికి ఏఆర్ఎస్ఐకి చెందిన మ్యాన్ ప్యాక్ ( వాకీటాకీ) మాయమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడ ఫస్ట్ బెటాలియన్‌లో ఏఆర్ ఎస్ఐగా పనిచేస్తున్న నాగిరెడ్డికి ఈ నెల 18న ఎంపీ ఎమ్మెల్యే కాలనీలో డ్యూటీ పడింది. రిలీవర్ వద్ద నుంచి ఉదయం 5 గంటల ప్రాంతంలో వాకీటాకీ తీసుకొని విధులు నిర్వహిస్తున్నాడు. టిఫిన్ చేసేందుకు తన స్కూటీ మీద యూసుఫ్‌గూడ చెక్‌పోస్టుకు వెళ్లి తిరిగి వచ్చాడు.. కాసేపటికి మరో రిలీవర్‌కు దానిని అప్పగించే సమయంలో చూసుకోగా వాకీ టాకీ కనిపించలేదు. అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శాశ్వత పరిష్కారం చూపాలి


ఎస్ఎన్‌డీపీ అధికారులతో మాట్లాడుతున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబిహాబేగం

అల్లాపూర్, మే 21 : సున్నంచెరువు ఎగువ నుంచి మైసమ్మ చెరువు దిగువకు నాలా విస్తరణ పనులు వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పూర్తి చేయాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం ఎస్ఎన్‌డీపీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈ రాజ్యలక్ష్మితో కలిసి కార్పొరేటర్ లక్ష్మీ నగర్, సర్దార్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ మీదుగా మైసమ్మ చెరువు లోకి ప్రవహించే నాలాను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముంపు సమస్య తలెత్తకుండా నాలా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## ఉపాధ్యాయులు బోధన పద్ధతులు మార్చుకోవాలి

**మేడ్చల్‌కలెక్టరేట్,మే21:** శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం నాగారం సెయింట్ మార్టిన్ పాఠశాలలో ఎంఈవో జమదగ్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు బోధన పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచి,తరగతి వారీ గా కనీస సామర్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఐదు రోజుల శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు వినియోగించుకొని జిల్లాను విద్యా ప్రమాణాల్లో మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాం

శామీర్‌పేట, మే 21 : తూంకుంట మున్సిపాలిటీలో కేంద్రం ప్రవేశపెట్టిన అమృత్ 3.0 కార్యక్రమంలో భాగంగా విమెన్స్ ఫర్ ట్రీ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కమిషనర్ వెంక ట గోపాల్ తెలిపారు. బుధవారం తూంకుం ట పురపాలక సంఘం కార్యాలయంలో విమెన్స్ ఫర్ ట్రీపై సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి, మొక్కలు నాటేందుకు గా ను ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ సునీత, మెప్మా ఆర్పీలు, కార్యాలయ వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




### సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ బుధవారం కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని, డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటు డ్రైనేజీ రోడ్లు, బాక్స్ డ్రైనేజీలు, పారిశుధ్య పనుల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. అందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాముయాదవ్ పాల్గొన్నారు. – నేరేడ్‌మెట్, మే 21:




### నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభం

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రణవ భక్త సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో బుధవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచకం, మాతృకపూజ, గోపూజ, దీక్షారాధన, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, అనంతరం అమ్మవారి విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. – మైలార్‌దేవ్‌పల్లి, మే 21:

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

### డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హస్మీబాబు, జావీద్

చిక్కడపల్లి, మే 21: ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలు చేయబోమని ట్రాస్మా విడుదల చేసిన ప్రకటనను డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు హస్మీబాబు, జావీద్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచితంగా పేద విద్యార్థులకు చదువు చెప్పాల్సిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలలకు ఉందని అన్నారు. చాలా రాష్ట్రాల్లో విద్యాహక్కు చట్టం అమలు చేస్తున్నా.. మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు తప్పకుండా అమలు చేయాలని అన్నారు. లేకపోతే గుర్తింపు రద్దు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ కూడా అధికంగా ఉందని నియంత్రణలో ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం అమలు చేసేంత వరకు విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తాయని హెచ్చరించారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు.

### వ్యాపార లావాదేవీలపై చర్చించేందుకు
## పిలిచి దాడి

బంజారాహిల్స్,మే 21: వ్యాపార లావాదేవీలపై చర్చించేందుకు పిలిచి వృద్ధుడిపై దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నార్సింగి ప్రాంతానికి చెందిన పి.చిరంజీవ చారి(67) రెండు నెలల క్రితం శ్రీనివాసరాజ్, అతడి కొడుకు రోహిత్ రాజ్ అనే వ్యక్తితో కలిసి ఘనా దేశానికి బిజినెస్ పనిమీద వెళ్లారు. కాగా అక్కడ రూ.45వేల అమెరికా డాలర్ల మేర నష్టం వచ్చింది. కాగా ఈ విషయంపై చర్చించుకుందామంటూ బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని అజీమ్ అనే వ్యక్తికి చెందిన ఆఫీసుకు పిలిపించారు. అనంతరం మాట్లాడుతున్న క్రమంలో కొన్ని సంతకాలు పెట్టాలని కోరగా చిరంజీవచారి నిరాకరించాడు. దీంతో శ్రీనివాస్‌రాజ్ తనమీద దాడికి పాల్పడడంతో కిందపడిపోయానంటూ బాధితుడు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య


ప్రవీణ్‌గౌడ్ (ఫైల్)

శంషాబాద్ రూరల్, మే 21 : ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన పాలమూరు బాల్‌రాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామలోని ఓ అద్దె ఇంట్లో నివాస ముంటున్నాడు. అతడి కుమారుడు ప్రవీణ్‌గౌడ్(33) షాద్‌నగర్‌లోని బజాజ్ ఫైనాన్స్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే 15 రోజుల క్రితం బాల్‌రాజ్ తన పెద్దకుమార్తె వద్దకు నగరంలోని అల్వాల్‌కు వెళ్లాడు. ఈ నెల 20న తన కుమారుడికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫలితం లేకపోవడంతో తండ్రి స్వగ్రామానికి చేరుకొని ఇంట్లోకి వెళ్లి చూడగా అతడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందిన్నట్లు వివరించారు. అతడు ఒంటరిగా ఇంట్లో ఉండడంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సుందరీకరణ పనులు పూర్తిచేయండి


కూకట్‌పల్లి నల్లచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 21 : నల్లచెరువు సుందరీకరణ వేగంగా చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. బుధవారం నల్లచెరువును హైడ్రా, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం కేటాయించిన నిధులతో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని.. డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, వర్షం నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లేలా పైపులైన్ (రిటర్నింగ్ వాల్)నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు.

ఇటీవల కురిసిన వర్షానికి సమీపంలోని కాలనీలో ముంపు సమస్యలు ఎదురయ్యాయని, అలాంటివిఇ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయాలన్నారు. చెరువు సుందరీకరణ పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు నాగరాజు, చిన్నారెడ్డి, నిఖిల్ రెడ్డి, నాగప్రియ, ప్రసన్న పాల్గొన్నారు.

### నల్లచెరువు కోసం నిధులు కేటాయింపు



కబ్జా చేసిన నిర్మాణాలను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం


పర్వతాపూర్‌లోని ఆక్రమానికి గురైన మైనార్టీ గ్రేవ్‌యార్డును పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్, అధికారులు

# పీర్జాదిగూడలో హైడ్రా కూల్చివేతలు

**పీర్జాదిగూడ, మే 21 :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నంబర్ 26ఏ, సీపీఆర్ఐ పవర్ సంస్థ, సెజ్ స్కూల్ ప్రాంగణంలో ఆర్ఏఆర్ కాలనీకి సంబంధించిన రోడ్డు కబ్జా చేసి ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టారని కాలనీ వాసులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం హైడ్రా అధికారులు చేరుకుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐ సైదులు నేతృత్వంలో జేసీబీలతో రోడ్డు ఆక్రమణలను పూర్తిగా నేలమట్టం చేశారు. 15 సంవత్సరాలుగా రోడ్డు కబ్జాపై పోరాడుతున్నామని, హైడ్రా మూలంగా ఇన్నేండ్లకు తమ కాలనీకి సంబంధించిన రోడ్డు వినియోగంలోకి రాను ఉం డడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హైడ్రా అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### కమిషనర్ రంగనాథ్ పర్యటన

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. మున్సిపల్ పరిధి పర్వతాపూర్ సర్వే నంబర్ 1లో మైనార్టీ గ్రేవ్‌యార్డు కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తుల ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారనే ఫిర్యాదు మేరకు కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. మైనార్టీ గ్రేవీ యార్డులో నిర్మాణాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులతో రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

### మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రభాకర్

వెంగళరావునగర్, మే 21 : మధురానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా హెచ్. ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఇన్ స్పెక్టర్ అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. ఈ క్రమంలోనే రెండేండ్లలోనే ఆరుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీలపై 'కుదురుకునే లోపే కదులుతున్నారు'అనే వార్తను ఈనెల 18న నమస్తే తెలంగాణ లో ప్రచురితమైన విషయం తెలిసిందే.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA**
**OS.NO. 372 OF 2024**

**BETWEEN:**
S. Laxmi Reddy ...Plaintiff
AND
Eega Prabhakar Reddy & others ...Defendants
To
1. Munagala Mahatha Rami Reddy S/o M.Prakash Rami Reddy, aged 45 years, Occ: Engineer, R/o H.No. 3-5-118/6/3, Krishna Nagar, Hyderguda, Rajendranagar Mandal, RR District. (Defendant No: 2)
2. Kanala Virupaksha Reddy S/o late Malla Reddy, Aged about 85 years, Occ: Retd. Employee, R/o H.No. 16-2-738/4/1, Asmangad, Malakpet, Hyderabad-500 036. ...(Defendant No: 3)

Please take the notice, that the above named Plaintiffs herein filed a Suit for Cancellation of Sale Deed and Perpetual Injunction against you before the Hon'ble Junior Civil Judge Court at Chevella, in respect of plaint schedule described suit land bearing in Sy.No. 127/EE admeasuring Ac. 8-25 gts., situated at Antharam village, Shabad Mandal, RR District, and this Hon'ble court issued the notices and summons to you and the same were send to your addresses. But you are not received the same and avoided to take the said summons and notices. But the above said suit is posted on **10-06-2025** for your appearance along with your counter and written statement or if any.

Therefore, please to attend/present in this suit on: **10th June, 2025** before the Hon'ble Junior civil judge court, At Chevella at 10.30 am either in personally or with your advocate, failing which the matter will be heard and decided in your absence by this Hon'ble court as per the available material papers/documents in record. Hence this notice. (By the court order).

**Sd/- S.RAGHUNATH REDDY, Advocate**
R.J. Tower, 4th Floor, Flat No: 104,
Above Lucid Diagnostic Center, Suncity, Hyd.,
**Cell: 9948344621.**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA**
**I.A.NO. 1195 OF 2024**
**IN**
**OS.NO. 372 OF 2024**

**BETWEEN:**
S. Laxmi Reddy ...Plaintiff
AND
Eega Prabhakar Reddy & others ...Defendants
To
1. Munagala Mahatha Rami Reddy S/o M.Prakash Rami Reddy, aged 45 years, Occ: Engineer, R/o H.No. 3-5-118/6/3, Krishna Nagar, Hyderguda, Rajendranagar Mandal, RR District. (Defendant No: 2)
2. Kanala Virupaksha Reddy S/o late Malla Reddy, Aged about 85 years, Occ: Retd. Employee, R/o H.No. 16-2-738/4/1, Asmangad, Malakpet, Hyderabad-500 036. ...(Defendant No: 3)

Please take the notice, that the above named Plaintiffs herein filed a Suit for Cancellation of Sale Deed and Perpetual Injunction against you before the Hon'ble Junior Civil Judge Court at Chevella, in respect of plaint schedule described suit land bearing in Sy.No. 127/EE admeasuring Ac. 8-25 gts., situated at Antharam village, Shabad Mandal, RR District, and this Hon'ble court issued the notices and summons to you and the same were send to your addresses. But you are not received the same and avoided to take the said summons and notices. But the above said suit is posted on **10-06-2025** for your appearance along with your counter and written statement or if any.

Therefore, please to attend/present in this suit on: **10th June, 2025** before the Hon'ble Junior civil judge court, At Chevella at 10.30 am either in personally or with your advocate, failing which the matter will be heard and decided in your absence by this Hon'ble court as per the available material papers/documents in record. Hence this notice. (By the court order).

**Sd/- S.RAGHUNATH REDDY, Advocate**
R.J. Tower, 4th Floor, Flat No: 104,
Above Lucid Diagnostic Center, Suncity, Hyd.,
**Cell: 9948344621.**